మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీఎమ్మెల్యే

ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, మే 29 : తెలకపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల చిన్నముద్దునూర్‌లో అనారోగ్యంతో మృతిచెందిన ఎంపీటీసీ శ్రీనివాసులు సోదరుడు నారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణ మృతి బాధాకరమని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రైతుసంక్షేమానికి కట్టుబడి పనిచేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

- **ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి**

తాడూరు, మే 29 : రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేయాలని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. తాడూరు సింగిల్‌విండో చైర్మన్‌గా రామచంద్రారెడ్డిని బుధవారం నియమిస్తూ మండల కేంద్రంలోని విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డితో పాటు పాలొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రోహిణి, ఎంపీటీసీ రేణుక, డైరెక్టర్లుపాల్గొన్నారు.

భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు.

- **ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి**

కల్వకుర్తి, మే 29 : భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కుర్మిద్దలో బుధవారం లక్ష్మీ నర్సింహస్వామి ప్రథమ వార్షికోత్సవం, బొడ్రాయి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కశిరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

జూన్ 3 నుంచి 19వరకు 'బడిబాట'

- **జిల్లావిద్యాశాఖాధికారి గోవిందరాజులు**

నాగర్‌కర్నూల్, మే 29 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి బడీడు పిల్లలను బడుల్లో చేర్పించడం, విద్యార్థుల నమోదును పెంచేందుకు రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల పరిధిలో జూన్3 నుంచి 19వతేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ప్రకటనలో తెలిపారు. ఉదయం 7నుంచి 11వ తేదీవరకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను చేపడుతామని చెప్పారు. జూన్12 నుంచి బడులు పునః ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా పండగ వాతావరణంలో బడులను తెరవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి ప్రభుత్వ బడిపై వారికి భరోసా కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్, మున్సిపల్, డీఆర్‌డీఏ, లేబర్, వైద్య ఆరోగ్య, అన్ని సంక్షేమ శాఖలు, మహిళా సమాఖ్య సంఘాలతో సమన్వయం చేసుకుంటూ 'అమ్మఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, స్వయం సహాయక బృందాలతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు భారీగా నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య, పాఠశాల విద్యార్థుల గత విజయాలను వివరించి పిల్లలను ఆకట్టుకునే ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంగన్‌వాడీ టీచర్లతో ప్రత్యేకంగా మాట్లాడి పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదయ్యేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో అందరినీ బడిబాటలో భాగస్వామ్యం చేయాలన్నారు. బడీడు పిల్లలందరూ బడిలో నమోదయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చూడాలని ఆయన కోరారు.

మారోజు వీరన్నకు ఘన నివాళి

నాగర్‌కర్నూల్, మే 29 : సబ్బండ కులాలకు ధిక్కార స్వరం కామ్రేడ్ మారోజు వీరన్న ఆశయాలను కొనసాగిద్దామని సీపీయూఎస్ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైదవెంకన్న అన్నారు. బుధవారం స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో ఆయన 25వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కేంద్రమైన నల్లగొండ జిల్లా కరివిరాల కొత్తగూడెం గ్రామంలో పుట్టిన కామ్రేడ్ మారోజు వీరన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్‌పీ చదివాడన్నారు. కార్యక్రమంలో రమేశ్, ఎల్లన్న, రాము, రేణుక, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల మృతికి ఘననివాళి

అచ్చంపేట రూరల్, మే 29 : మక్తల్‌లో మృతి చెందిన ముగ్గురు ఫొటోగ్రాఫర్లకు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం అచ్చంపేట ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, తాలూకా అధ్యక్షుడు నారాయణ , నాయకులు భీమాచారి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అమ్మఆదర్శ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్**

తూడుకుర్తిలో పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, మే 29 : అమ్మఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ సూచించారు. బుధవారం మండలంలోని తూడుకుర్తిలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అమ్మఆదర్శ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లోనూ మౌలిక వసతులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా తూడుకుర్తి ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మంచినీటి వసతి, మైనర్ రిపేర్లు చేయించుకోవాలని సూచించారు. ఇదిలా వుండగా నిర్మాణ కమిటీకి ఇప్పటికే రూ.25వేల అకౌంట్‌లోకి వేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వకుల కలెక్టర్‌కు వివరించారు. రెండువారాల్లో పాఠశాలలను పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో త్వరగా పనులు పూర్తి చేయించాలని సూచించారు. అదే విధంగా మిగతా పాఠశాలల్లో పనులను ఎంపీడీవోను అడి గి తెలుసుకున్నారు.

బడులు తెరిచేనాటికి డ్రెస్సులను సిద్ధం చేయాలి

బిజినేపల్లి, మే 29 : పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థి నీ, విద్యార్థుల స్కూల్ డ్రె స్సులను సిద్ధం చేయాలని అ దనపు కలెక్టర్ కుమార్‌దీపక్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మం డల మహిళాసమాఖ్య కార్యాలయంలో విద్యార్థులు బట్టలు కుట్టే కేంద్రాన్ని తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్6 నాటికి యూనిఫామ్‌ను కుట్టిం చి సిద్ధం చేయాలన్నారు. మండల మొత్తంలో 5,411 మంది విద్యార్థులకు ఇప్పటివరకు 2వేల మంది విద్యార్థిని, విద్యార్థులకు డ్రెస్సులు సిద్ధం చేశారన్నారు. మిగతావాటిని కూడా యుద్ధప్రాతిపదికన సిద్ధం చేసి ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కతాలప్ప, ఎంపీవో రాములునాయక్, ఏపీఎం రజిత పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ అవస్థలు..!

- అర్ధాంతరంగా నిలిచిన కుందారంతండా బీటీరోడ్డు
- కంకరరోడ్డుతో నిత్యం ప్రమాదాలు
- ఏడాదైనా స్పందించని అధికారులు

చెదురుపల్లి సమీపంలో బీటీరోడ్డుపై వేసిన కంకర

వెల్దండ, మే 29 : మాడ్గుల మండలం కలకొండ నుంచి కుందారం తండా మీదుగా బైరాపూర్ గ్రామానికి వెళ్లే రహదారి అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బైరాపూర్ నుంచి కుందారంతండా అటు నుంచి కలకొండ వరకు దాదాపు 3కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మాణానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వంలో ఎస్టీఎస్‌డీఎఫ్ నిధులు రూ.1.40 కోట్లు మంజూరు చేసింది. అయితే రహదారిని తవ్వి కంకర పరిచారు. ఏడాదిగా కంకర మీద తారు వెయ్యకపోవడంతో రహదారి అధ్వానంగా మారింది. రోజు ఏదో ఒకచోట ద్విచక్ర వాహనదారులు కంకర పైనుంచి వెళ్లడానికి ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. రూ. లక్షలు వెచ్చించి కంకర పరిచిన అధికారులు రహదారికి బీటీ వేయకపోవడంతో వాహనదారులకు శాపంగా మారింది. నిత్యం ప్రమాదాలకు గురవుతున్నామని కుందారంతండా, లాలుతండా, బైరాపూర్‌గ్రామస్తులు, వా హనదారులు వాపోతున్నారు. బైరాపూర్, కుందారంతండా, లాలుతండా, బైరాపూర్ తదితర గ్రామాల ప్రజలు నిత్యం వెల్దండ, కల్వకుర్తికి రాకపోకలు సాగిస్తుంటారు. కుందారంతండా నుంచి వెల్దండకు దాదాపు 20 కిలో మీటర్ల దూరంలో ఉండడంతో పనులు ముగించుకొని ఇంటికి వెళ్లేసరికి రాత్రివేళ అవుతుండడంతో రాళ్లపై నుంచి వెళ్లే సమయంలో ప్రమాదాలు జరగుతున్నాయని కుందారంతండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి కంకరతో భయంకరంగా మారడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రహదారిని పూర్తి చేయాలని కోరుతున్నారు.

బిల్లులు రాకపోవడంతో జాప్యం

పెండింగ్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు చెబుతూనే ఉన్నాం. రహదారి పనులకు సంబంధించిన పాతబకాయిడబ్బులు పెండింగ్ లో ఉన్నాయని అందువల్లే పనులు చేయడం లేదు. ప్రస్తు తం చారకొండ మండలం జూపల్లి నెమలిగుండుతండా పనులు ప్రారంభించాం. అది పూర్తైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. తొందరలో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తాం.

– వెంకటేశ్వర సింగ్, డిప్యూటీఈఈ(ఎస్టీఎస్‌డీఎఫ్)

ఏడాదిగా పట్టించుకోవడం లేదు

రోడ్డుపై కంకరపరిచి ఏడా ది కావొస్తోంది. ఇప్పటివరకు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. రహదారిపై పెద్దసైజు కంకరరాళ్లు వేశారు. రోడ్డు వెడల్పుపర్చడంతో ద్విచక్రవాహనాలు వెళ్లడానికి అనేక ఇబ్బందులు ప డుతున్నారు. వాహనాలు అ దుపుతప్పి బోల్తా పడుతున్నాయి. అధికారులు చొరవతీసుకొని వెంటనే రోడ్డును బాగు చేయాలి. లేనియెడల ఆందోళన చేస్తాం.

– మహేశ్‌నాయక్, కుందారంతండా

డీలర్‌వద్దే విత్తనాలను కొనాలి

తాడూరులో రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

అచ్చంపేటలో రికార్డులను పరిశీలిస్తున్న ఏవో కృష్ణయ్య

చారకొండలో స్టాక్‌రిజిస్టర్లు పరిశీలిస్తున్న వ్యవసాయధికారులు

కొండనాగుల సింగిల్‌విండో గోదాంను తనిఖీ చేస్తున్న ఏడీఏ కిరణ్‌కుమార్

- ***జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్***

తాడూరు, మే 29 : డీలర్ వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని సిర్సవాడ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా లూజ్ విత్తనాలు తక్కువ ధరకి రైతులకు ఇస్తే వెంటనే వ్యవసాయ శాఖకి లే దా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తప్పనిసరిగా కొనుగోలు చేసిన రసీదు పంటకాలం అయిపోయినంత వరకు తమదగ్గర భద్రంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు కొనుగోలు చేసినప్పుడు కచ్చితంగా కాలపరిమితిలో ఉన్న విత్తనం మాత్రమే నాటుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

అధిక ధరలకు విక్రయించరాదు

చారకొండ, మే 29 : ప్రభుత్వం నిర్ధేశించిన దాని కంటే పత్తి విత్తనాలు అధికధరకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏడీఏ రవి, ఏవో చిన్నహుస్సేన్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని జూపల్లి, చారకొండలో పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసన్సులు రద్దు చేస్తామని చెప్పారు. విత్తనాలను విక్రయించిన ప్రతి రైతు సంతకంతో ఉన్న బిల్లును డీలర్ తప్పనిసరిగా అందజేయాలన్నారు. దుకాణంలో ఉన్న నిల్వను స్టాక్ రిజిస్టర్లు, నోటీస్‌బోర్డులో నమోదు చేయాలన్నారు. పత్తివిత్తనాల కొనుగోలుపై ఏఈవోలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వారివెంట ఏఈవో రేణుక, వంశీతో పాటు ఆగ్రోస్ రైతుసేవ కేంద్రం డీలర్ ఎర్ర రామకృష్ణ, రాచమల్లచంద్రశేఖర్, కృష్ణయ్య ఉన్నారు.

లూజు విత్తనాలను కొనుగోలు చెయొద్దు

బిజినేపల్లి, మే 29 : రైతులు లూజు విత్తనాలు కొనుగోలు చేయొద్దనిఏడీఏ రమేశ్‌బాబు సూచించారు. బుధవారం మండలంలోని శాయిన్‌పల్లి, వడ్డెమాన్ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనే ముందు ప్యాకింగ్, టెస్టింగ్, కాలం చెల్లిన వంటి విషయాలను గమనించి తీసుకోవాలన్నారు. ఎవరైనా లూజు విత్తనాలు అమ్మితే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. రైతులు ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు కొనుగోలు చేయొద్దన్నారు. అనంతరం శ్రీసాయి, జనుము విత్తనాల శాంపిళ్ళను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. కార్యక్రమంలో ఏవో నీతి, చిన్నారెడ్డి, ఫరీద్, పాషా, మధు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

వెల్దండ, మే 29 : విత్తనాల కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఏఈవో సురేశ్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంతో పాటు పెద్దాపూర్‌లో ఎరువులు, విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ, పెద్దాపూర్ గ్రామాల్లో రైతులకు ప్రధానకూడళ్లలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.

కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

అచ్చంపేట రూరల్, మే 29 : వానకాలంలో సాగు కోసం రైతులు విత్తనాలు కొనే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని లింగోటం, పల్కపల్లి, అచ్చంపేట గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్‌సింగ్ సూచించారు. బుధవారం మండలంలోని పల్కపల్లిలో రైతులకు సాగుపై అవగహన కల్పించారు. లూజు విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు. దుకాణం నుంచి తప్పనిసరిగా రసీదును పొందాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు గోపాల్‌రెడ్డి, సాయిరెడ్డి, చుక్కారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

నాగర్‌కర్నూల్ నమస్తే తెలంగాణ, మే 29: గ్రామాల్లో నకిలీ విత్తనాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏవో శ్రీరామ్ హెచ్చరించారు. పెద్దకొత్తపల్లి సింగిల్‌విండో కార్యాలయంలో మండలస్థాయి ఎరువుల దుకాణాల యజమానులతో ఏవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభమవుతుందని, ఫర్టిలైజర్ యజమానులు ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా ఎరువు, విత్తనాలు రైతులకు విక్రయించాలని పేర్కొన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని ఆయన సూచించారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

అచ్చంపేట టౌన్, మే 29 : రైతులకు నా ణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించా లి, నకిలీవి విక్రయించినా.. దుకాణాల్లో నిల్వ ఉం చినా చర్యలు తప్పవని అచ్చంపేట ఏవో కృష్ణయ్య హెచ్చరించారు. బు ధవారం పట్టణంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణా ల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ యన మా ట్లాడుతూ డీలర్లు రైతులకు నా ణ్యమైన విత్తనాలనే సరఫరా చేయాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు విక్రయించిన విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రసీదులను తప్పనిసరిగా ఇ చ్చి వారి సంతకాలు తీసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డులను స్పష్టంగా కనబడేలా దు కాణాల్లో ప్రదర్శించాలన్నారు. అనంతరం ఆయా దుకాణాల్లోని రికార్డులను పరిశీలించా రు. ఆయనవెంట ఎస్సై రా ము, సిబ్బంది ఉన్నారు.

ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి

లింగాల, మే 29 : విత్తన ఎంపికలో తగు జాగ్రత్తలు పాటించాలని మం డల వ్యవసాయధికారి నాగార్జునరెడ్డి అన్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోకుండా బుధవా రం మండలంలోని అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్ గ్రా మాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల్లోనే ఎ రువులు, విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో మాసన, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రసీదులు తప్పనిసరి..

బల్మూరు, మే 29 : ఎరువుల దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు తీసుకున్న తర్వాత రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని అచ్చంపేట ఏడీఏ కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొండనాగుల సింగిల్‌విండో కార్యాలయంలోని నిల్వ గోదాంలో ఉన్న విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. డీలర్లు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. ఆయనవెంట ఏవో మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలపై అవగాహన

తిమ్మాజిపేట, మే 29 : కల్తీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయా ధికారులు కోరారు. బుధవారం ఆయావివిధ గ్రామాల్లో ఏవో కమల్‌కుమార్, ఏఈవోలు రైతులకు అవగాహన నిర్వహించారు. ఆర్వీతండా, బాజీపూర్, మారేపల్లి, కోడుపర్తి, అప్పాజిపల్లి, ఇప్పలపల్లిలో రైతులను కలిసి అవగాహన కల్పించారు. డీలర్ల నుం చి తప్పనిసరిగా రసీదులు పొందాలన్నారు. కార్యక్రమంలో ఏవో కమల్‌కుమార్, ఏఈవోలు సాయిరాం,అబ్దుల్లా, శివాసాగర్ త దితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్‌లో మిగులుసీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కల్వకుర్తి,మే 29 : నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి ఫస్టియర్‌లో మిగులుసీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకులాల జిల్లా సమన్వయాధికారి దానం తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు Tswries.ac.in వెబ్ సైట్ ద్వారా రూ.100 ఫీజు చెల్లించి. ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో బాలురకు లింగాల, అచ్చంపేట, బిజినేపల్లి, పెద్దకొత్తపల్లి, బాలికలకు మన్ననూర్, వంగూర్, తెల్కపల్లి, వెల్దండ, కొల్లాపూర్ కళాశాలల్లో ఖాళీలున్నాయని చెప్పారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులతో పాటు వృత్తివిద్యా కోర్సుల్లో ఖాళీలున్నాయని ఆయన వివరించారు.అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డీసీవో కోరారు

రాంచంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అచ్చంపేట రూరల్, మే 29 : ఐనోల్ రాంచంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని సీపీఎం మండల కార్యదర్శి ఎస్.మల్లేశ్ అన్నారు. బుధవారం మండలంలోని ఐనోల్‌లో రాంచంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగి పేదల కోసం పనిచేశారన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ నాయకులు చంద్రయ్య, వెంకటయ్య, బొల్లు చంద్రయ్య, లాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, మే 29 : మండలంలోని రాచూర్‌కు చెందిన రఘు మంగళవారం మృతి చెందాడు. దీంతో గురువారం బాధిత కుటుంబాన్ని రాచూర్ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ అనిల్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పర్వతాలు, గోకమల్ల రాజు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపర్చారు. అనిల్‌కుమార్ రూ.2వేలు, గుత్తి వెంకటయ్య రూ.2వేలు , జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. గ్రామస్తులు చిన్నయ్య, జంగయ్య, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కూలీలందరికీ పనులు కల్పించాలి

మర్రిగుంతతండాలో పనులను పరిశీలిస్తున్న ఏపీవో ఈశ్వర్‌జీ

వెల్దండ. మే 29 : ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలందరికీ పనులు కల్పించాలని ఏపీవో ఈశ్వర్‌జీ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిగుంత, పెరుమల్లకుంట తండాలల్లో ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. కుంటల్లో వండ్రుమట్టి తీసే పనుల కొలతలను పరిశీలించారు. అనంతరం వన నర్సరీలను పరిశీలించి మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో ఈసీ దేవేందర్‌గౌడ్, టీఏ రాజ్‌కుమార్, కూలీలు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్థికసాయం అందజేస్తున్న మాజీసర్పంచ్.

కల్వకుర్తి, మే 29 : మండలంలోని జిల్లెల్ల గ్రామంలోఅనారోగ్యంతో మృతి చెందిన కృష్ణ కుటుంబానికి మాజీసర్పంచ్ జంగయ్య ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాండుగౌడ్, రమేశ్, ఆనంద్, విష్ణు, లవకుమార్, శివ, విజయ్, లక్ష్మయ్య, చిన్నరాములు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయొద్దు

మాట్లాడుతున్న ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్

చారకొండ, మే 29 : గ్రామాల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మిషన్ భగీరథ ట్యాంకులు, మురుగు కాల్వలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కలు సిద్ధంగా ఉంచాలన్నారు. ఉపాధిహామీ పథకంలో కూలీలు అధికంగా వచ్చే విధంగా అవగాహన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, ఏపీవో లక్ష్మయ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.